మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 19 నవంబరు 2023 పేజీలు 8

వచ్చేటప్పుడు తెచ్చింది లేదు. పోయేటప్పుడు వెంటతీసుకుపోయేదీ లేదు. వెంటరాని ఆస్థికోసం ఆరాటం ఎందుకు. సంపాదించిన ఆస్థి మాపిల్లకు కూడా ఇవ్వకుండా ప్రజలకే.. ఇదేదో ఆధ్యాత్మిక ప్రవచనం అనుకుంటే పొరపాటే. ప్రస్తుత ఎన్నికల వేళ ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి సతీమణి మర్రి జమున చెపుతున్న వేదాంత పూరిత వాగ్దానం. ఇండ్లులేకుండా ఉన్ననిరు పేదల విషయంతమ గుండెను తట్టితే అలాంటి వారికి ఆస్థి అమ్మి ఇండ్లు నిర్మిస్తామంటూ చేస్తున్న వాగ్దానం ఇది. ఈ మాటలు నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. మర్రిజమున మాటలు కార్యకర్తలో హుషారు నింపుతుండగా విపక్షాల వాయిస్ మరోలా ఉంది. దశాబ్దకాలంగా అధికారం వెలగబెడుతూ స్వంత నియోజకవర్గంలో మరుగుదొడ్లో కాపురం చేసిన ఓమహిళ దీన గాథ మేడం గుండెలు తాకలేదా? అందులో ఆర్ధ్రతలేదా ?మరి ఆమెకుందుకు కనీస సహాయం చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ఇదేగాక నియోజక వర్గంలో వేలాది మంది డబుల్‌ఇండ్లు ఇస్తామన్న ప్రభుత్వ వాగ్దానంపై పెంచుకున్న ఆశలునెరవేరక ఆందోళనకు దిగితే నిర్ధాక్షిణ్యంగా అణచి వేసిన సంఘటనలు మేడం గుండెలకు ఎందుకు తగలలేదబ్బా అంటూ ఎద్దేవా చేస్తున్నారు.

– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్

- ఆస్థులు అమ్మి పేదలకు ఇండ్లట
- హాస్యాస్పదంగా ఎమ్మెల్యే, సతీమణి ఎన్నికల మొక్కు
- మరుగుదొడ్లో ఉంటున్న మహిళ ఈ నియోజకవర్గమే కదా
- డబుల్ ఇండ్ల పోరాటాన్ని అణచివేసిన చరిత్ర

# వచ్చేటప్పుడు పోయేటప్పుడు ఏమీలేదులో..



ఎన్నికల ప్రచారంలో మర్రిజమున



వట్టెంలో మరుగుదొడ్డి ముందే నివాసం

● కొంతకాలంగా వివిధ రంగాల నుండి రాజకీయాల్లోకి వచ్చిన నేతలు తమ పదవీ కాలంలో కోట్లు గడించడం షరా మామూలుగా మారిందన్న విషయం వారి వరస ఎన్నికల అఫిడవిట్‌లే తెలియ చేస్తున్నాయి. అధికారదర్పం ప్రధానంగా సహజ వనరుల దోపిడీ, కాంట్రాక్టులు ఇతర మార్గాలు ఎన్నో తమ సంపదను పెంచుకునేందుకు సాధనాలుగా ఎంచుకుంటున్నారు.ఇందుకు విరుద్ధంగా తాముకేవలం ప్రజాసేవే చేస్తున్నామంటూ ఎవరైనా చెపితే ప్రజలు నమ్మె పరిస్థితిలోలేరన్న విషయం బహిరంగ రహస్యం. ఐతే ఎవరు నమ్మినా నమ్మక పోయినా ఎన్నికల వేళ వాగ్దానాలను చేయడం సర్వసాధారణంగా మారింది. ఈక్రమంలోనే నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డి సతీమణి మర్రిజమున తమ ఆస్థులను అమ్మి నియోజకవర్గంలో ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇస్తామంటూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చేస్తున్న వాగ్దానాలు చర్చనీయాంశంగానే గాక హాస్యాస్పదంగా మారాయన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్త మవుతున్నది. దశాబ్ద కాలంగా అధికారంలో ఉండి ప్రభుత్వ పరంగా ఇండ్లులేని వారికి ఇండ్లునిర్మించిఇవ్వక పోవడంమేగాక ఆ ఇండ్లకోసం ప్రశ్నించిన వారిని పోరాటం చేసిన వారిని బలవంతంగా పోలీసులచే అరెస్టు చేయించిన నేతలు ఈ చిలుక పలుకులు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

● ప్రభుత్వ వైఫల్యాలు కళ్లకు కట్టినట్లు కనిపించి ప్రతి పేద గుండెల్లో ఆవేదన కల్గిస్తున్నది డబుల్ బెడ్‌రూం ఇండ్ల వైఫల్యం. ఎన్నికల ప్రచారంలో ఏగ్రామానికి వెల్లినా విపక్షాలకు ఆయుధంగా పాలకపక్షానికి శాపంగా ఈ డబుల్ తయ్యారయ్యింది.ఇండ్లు ఇవ్వలేక కారణం చెప్పుకోలేక సతమతమవుతున్న బిఆర్ఎస్ నాగర్‌కర్నూల్ అభ్యర్థి జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి మర్రిజమునలు కొత్త పల్లవి అందుకున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఓ మహిళ బాత్‌రూంలో నివాసం ఉంటుందన్న విషయం రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయి ఛీకొట్టినాతాటాకుల గుడిసెకూడా నిర్మించి ఇవ్వని ఎమ్మెల్యే ప్రస్తుత ఎన్నికల్లో డబుల్ దెబ్బకు దిమ్మతిరిగి తన ఆస్థులు అమ్మిఅయినా ఇండ్లు నిర్మిస్తామని ఎన్నికల మొక్కులుగా వాగ్దానం చేస్తుండటం నలుగురు నవ్విపోదురుగాక నాకేటి అన్నట్లు ఉందంటున్నారు ప్రజలు. ఎన్నికల వాగ్దానాల అమలు మాట ఎలాఉన్నా కనీసంఓటర్లు నమ్మె విధంగా నైనాఉండాలి కానీ ఈ వాగ్దానాలు మాత్రం నిరాశ నిస్పృహలతో కూడి ఉండటమేగాక బతికున్నరోజుల్లో చెంచాడు పాలు గొంతులో పోయలేనోల్లు చచ్చిన తర్వాత బొందగడ్డపై బర్రెను కట్టేసినట్లు,పెత్తరమాసనాడు పెద్ద రొట్టె అన్న సామెతలా ఉందంటున్నారు.

● నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో వెయ్యి డబుల్ ఇండ్ల హామీ ప్రభుత్వం నెరవేర్చలేదు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు ఒక గ్రామంలో30 ఇండ్లు ఇచ్చారు. అవినెర్రెలు పారినవేగాక బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. నాగర్‌కర్నూల్ పట్టణానికి సంబంధించి పట్టణ సమీపంలో అచ్చంపేట రహదారి పక్కన డబుల్‌బెడ్‌రూంఇండ్లనిర్మాణం ఏండ్లతరబడి కొనసాగుతూనే ఉంది. ఇవన్నీ అలా పక్కన పెడితే

మిగతా 2లో

# బిసి సీఎం కావాలంటే.. బిజెపి రావాలి

- కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉంది
- బిఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నమైంది
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు వ్యతిరేకం
- వాల్మీకి నినాదం మోదీ ముందు ఉంచుతా
- కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా





**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణలో 52 శాతం ఓబిసి జనాభా, 105 వెనకబడిన కులాలు ఉన్నాయని.. ఇప్పటి వరకు 16 మంది ముఖ్యమంత్రులు అయ్యారని.. కానీ ఇప్పటి వరకు ఎవరు బిసి ముఖ్యమంత్రిని చేయలేదని.. తెలంగాణలో బిసి సీఎం కావాలంటే.. బిజెపిని గెలిపించాలని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మెలచేరువు రోడ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోగులంబ శక్తి పీఠం కు ప్రణామం చేస్తూ ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వెనకబడిన కులాలకు టికెట్ ఇవ్వడంలో అన్యాయం చేశారన్నారు. జాతీయ స్థాయి ఎంబీబీఎస్ , ఎండి పరీక్షల్లో బిసి బిడ్డలు డాక్టర్లు కావడానికి 27 శాతం రిజర్వేషన్లు కల్పించింది మోడీ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిసి వ్యతిరేక పార్టీలన్నారు. తెలంగాణ యూవకులను కేసీఆర్ మోసం చేశారన్నారు.



2లో

# నేడు ఉద్దాల మహోత్సవం

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం నేడు జరగనుంది. తిరుమల లోని శ్రీ వెంకటేశ్వరుని ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల వేడుకలు చిన్నచింతకుంట మండలం చిన్న వడ్డెమాన్ గ్రామం నుంచి ప్రారంభం కానున్నాయి. సంస్థానాధీశుల కాలం నాటి సాంప్రదాయ ప్రకారం గ్రామంలోని ఉద్దాల కర్మాగారంలో అమావాస్య రోజు రాత్రి గంగా పూజ అనంతరం స్వామివారి పాదరక్షల తయారీ దళితులు మొదలుపెడతారు. ఉద్దాల మండపంలో పరిచిన ఊక చెట్టు వాగు ఇసుకపై అర్ధరాత్రి దాటిన అనంతరం కురుమూర్తి స్వామి, పద్మావతి దేవి అమ్మవార్ల పాదాల గుర్తులక అనుగుణంగా పాదుకల తయారీ ప్రారంభమవుతుందని పల్లె ప్రజల్లో చారిత్రక కథనం ఉంది. పద్మావతి సమేతంగా

మిగతా 2లో

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణిక రెడ్డి



**కోయల్‌కొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండలంలో ఉన్న గిరిజన తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణిక రెడ్డి తెలిపారు. శనివారం మండలంలో ఉన్న పలుగు తాండ, కనుగు బండ తండా, ఉబ్బడి తండా, చందాపూర్, అయ్యవారిపల్లి,

మిగతా 2లో

## ఏమీరాదురో..

(మొదటిపేజీ తరువాయి)





మరుగు దొడ్డిలోనేవంటా, సంసారం

బిజినేపల్లి మండలం వట్టెంగ్రామంలో ఓ మహిళ మరుగుదొడ్డిలో జీవనం కొనసాగిస్తున్నది. ఈ విషయం ప్రస్తుతం వాగ్దానం చేస్తున్న నేతల దృష్టికి కూడా రావడం హామీఇవ్వడం జరిగి ఏండ్లు గడుస్తున్నాయి. ఈవిషయంలో మీడియాతోపాటు సోషల్ మీడియాలో సైతం వైరలఎ అయింది. బిఎస్పి, బిజెపి, సిపిఎంలు ఆందోళనలుచేశాయి. నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్నసందర్భంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇండ్లు త్వరిత గతిని పూర్తి అయి పంపిణిచేయాలంటూ బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యుడు దిలీపా చారి ఆధ్వర్యంలో యజ్ఞం చేసేందుకు చేసిన యత్నాలను సైతం పోలీసులు భగ్నంచేశారు. నేతలు కార్యకర్తలను అరెస్టుచేశారు. సిపిఎం ముట్టడి కార్యక్రమాన్నికూడా అడ్డుకుని పేద ప్రజలను అరెస్టు చేశారు. ఇలా ఎక్కడికక్కడ డబుల్ ఇండ్లబాదితులు వారి తరఫున పోరాడే వారిని అణచివేసిన క్రమంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ బహిరంగ సభలో మాట్లాడిన బిఎస్పి ఛీఫ్ ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ సైతం మరుగు దొడ్లో కాపురాల అంశాన్ని ప్రస్తా విస్తూ ఇది ఇక్కడి ఎమ్మెల్యేకు సిగ్గు చేటంటూ విమర్శించారు.

● ఇలా ఒక వైపు ఇండ్లులేని పేదలు వామపక్షాలు, బిజెపి బిఎస్పి పార్టీలు ఆందోళనలు, బలవంతంగా అణచివేసిన చరిత్ర కల్గిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే సతీమణి మాత్రం ఈ సారి తన భర్తను గెలిపిస్తే ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వకున్నా తమ పిల్లకు ఇవ్వకుండా ఆస్థులను అమ్మి ఇండ్లు నిర్మించిఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. ఇక సదరు నేత సతీమణి ఇదే సందర్భంలో మెట్ట వేదాంతం వల్లిస్తూ ఇళ్లు లేని వారిని చూస్తే తనకుబాద కల్గుతుందని మా సంపాదన ఏదీ తమవెంట తీసుకు పోమని తమ పిల్లలకన్నా ప్రజలే ముఖ్య మని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో ప్రజల మనోభావంమరోలా ఉంది. ఆస్థు లు అమ్మిఇండ్లు నిర్మిస్తామన్న ఉదాత్త గుణమే ఉంటే వట్టెంలో బాత్‌రూంలో ఉన్న మహిళకు ఎందుకు కనీసం గుడిసె కూడావేయించలేకపోయారని ప్రశ్నిస్తున్నారు.

## నేడు ఉద్దాల మహోత్సవం

(మొదటిపేజీ తరువాయి)





కుబేరుని అప్పు తీర్చలేక తిరుమల వీడి కృష్ణా నది తీరం చేరిన శ్రీ వెంకటేశ్వరడు కృష్ణ నదిలో సేద తీరిన అనంతరం స్వామివారి పాదాలు కందిపోకుండా కృష్ణవేణి పాదుకలు బహకరించిందని ఆ పాదుకులనే ఉద్ధాల ఉత్సవంలో ఊరేగిస్తారని మరొక కథనం, చిన్న వడ్డేమాన్ గ్రామంలో రాయలసీమ ప్రాంతం నుంచి సమకూర్చుకున్న ఆవు చర్మంతో చర్మకారులు వారం రోజులపాటు శ్రమించి స్వామి వారి పాదుకులను తయారు చేస్తారు. ఉద్దాల తయారీలో చిన్న వడ్డేమాన్ గ్రామంలో 60 దళిత కుటుంబాలకు చెందినవారు పాల్గొంటారు .కార్తీక మాసం నుంచి ఏడు రోజులపాటు నియమనిష్టలతో ఒంటిపూట భోజనం చేస్తూ పాదుకలను తయారు చేస్తారు. పాదుకలకు ఆవు చర్మం, వన్నెలాకు తగురం, పచ్చ పూసలు, టెన్ పోగులు, తగ్గి, వైనం, రేషం, పట్టు తదితర వాటితో తయారు చేస్తారు. సప్తమి నాడు ఈ పాదుకులను ఊరేగింపుగా కురుమూర్తి గిరులకు చేరుస్తారు. అప్పంపల్లి నుంచి తలియ కుండ అప్పంపల్లి గ్రామంలో కుమ్మరులు నియమనిష్థలతో తలియకుండను తయారుచేసి ఊరేగింపుగా వడ్డేమాన్‌లోని ఉద్దాల కర్మాగారానికి చేర్చుతారు. పల్లమర్రి నుంచి చాట రాక శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో కుల వృత్తులకు అవకాశం దక్కింది. స్వామి వారి పాదుకులను ఉంచేందుకు చాటను పల్లమరి గ్రామంలోని మేదరులు నియమనిష్థలతో తయారుచేస్తారు .ఉద్దాల ఉత్సవం రోజున మొదటగా పల్లమరిలోని చాటను ఊరేగింపుగా ఉద్దాల కర్మకారానికి చేర్చుతారు. ఆ చాట లోనే స్వామివారి పాదుకలను ఉంచుతారు. 200 మంది పోలీసులతో బందోబస్తు శ్రీ కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉద్దాల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు భూత్పూర్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ ఉద్దాల ఉత్సవం లో బందోబస్తుగాను ఇద్దరు డిఎస్పీలు ,ఐదు మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, 180 మంది పోలీసులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతరలో 80 సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్సవానికి సర్వం సిద్ధం స్వామి వారి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టినట్లు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డిలు తెలిపారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కరువైంది

## - జిలుగుపల్లి, జిలుగుపల్లి తండా బడుల్లో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు





**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జీలుగు పల్లి, జీలుగుపల్లి తాండల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కరువైంది.మధ్యాహ్న భోజనం బంద్ చేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం వాపోయారు.రెండు పాఠశాలలకు కలిపి మొత్తం 57 మంది విద్యార్థులు ఉండగా వారికీ ఒకే ఏజెన్సీ వారు మధ్యాహ్నం భోజనం వండి పెట్టేవారు. గత 3 నెలల నుండి బిల్లులు చెల్లించకపోవడంతో వంట ఏజెన్సీ నిర్వాహకులు వండడం మానేయడంతో గత 18 రోజుల నుండి మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఆర్థకలితో అలమటిస్తున్నారు. మధ్యాహ్న భోజనం లేకపోవడంతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఆకలితో అవస్థలు పడుతున్నారు. పిల్లలకు భోజనం వండి పెట్టి టిఫిన్ బాక్సులను సిద్ధం చేస్తున్నడంతో కూలి పనులు మానుకోవాల్సి వస్తుందని పలువురు వాపోయారు. విద్యార్థులు పస్తులు ఉంటున్నారని సాయంత్రం ఇంటికి వెళ్ళాక తింటున్నారని మరికొందరు చెప్పారు. గత్యంతరం లేక విద్యార్థుల టిఫిన్ బాక్స్ లో చద్ది అన్నం పెట్టి బడికి పంపుతున్నామని మరి కొందరు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనము పథకం అమలు అయ్యే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నారు. ఎంఈఓ చంద్రుడు కు వివరణ కోరగా ఆయా ప్రాథమిక పాఠశాలలో భోజనం వండేందుకు ఇతర కార్మికుల కోసం వేచి చూసామని ఎవరు ఆసక్తి చూపకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ఎస్ఎంసి కమిటీతో చర్చించి వెంటనే మధ్యాహ్న భోజనం అమలు చేసి విద్యార్థులు ఇబ్బందులను తీరుస్తామని అన్నారు.

# ఓట్లు వేసి దీవించండి.. : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తనను దీవించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి అన్నారు అన్నారు. శనివారం వనపర్తి మండలం లో ని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు కదం తొక్కుతు న్నారని ఆయన చెప్పారు. గ్రామాల్లో బీఆర్ ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడుకుంట్ల మాజీ ఎంపిటిసి తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ గ్రామాన అపూర్వ ఆదరణ లభిస్తుందని, అశేషంగా నాయకులు పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. వనపర్తి మండలం కడుకుంట్ల, చిమనగుంటపల్లి, అంకూర్, వెంకటాపురం, పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామాలలో తన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఉపయోగపడేలా మేనిఫెస్టో తయారు చేసిందన్నారు. ఆయా గ్రామాలలో దాదాపు 200 మందికిపైగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్.. మాజీ ఎంపీపీ శంకర్ నాయక్. ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్ కు పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - కూచుకుల్ల రాజేష్ రెడ్డి సతీమణి సరిత



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచికుల రాజేష్ రెడ్డి సతీమణి సరిత అన్నారు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మట్టుపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు అందించే సంక్షేమ పథకాల గురించి ఆమె గడపగడపకు వివరించారు ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని ఏ మచ్చా లేని కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డి ని నాగర్కర్నూల్ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు ఆమె వెంట ఆయా గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

అంకిళ్ల గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్యటించి, గ్రామాలలో ఉన్న ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అంతకుముందు గిరిజన తండాలలో ఉన్న గిరిజన మహిళలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఘనంగా స్వాగతం పలుకుతూ, ఆటపాటలతో గిరిజన మహిళలు వారి సాంప్రదాయంతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో, కనుగు బండ తండా సర్పంచ్ కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి. రవి, బి.యాదవ్ కుమార్, ఎంపిటిసి మహేందర్ , అయ్యవారిపల్లి ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ నాయక్, సంగ నోని పల్లి యాదయ్య, సంపత్, రవి నాయక్, రామస్వామి, నాగ్య నాయక్, వినోద్, సందీప్, ధన్ రాజ్, భాస్కర్ నాయక్ , రజానయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సీఎం కావాలంటే.. బిజెపి రావాలి

(మొదటిపేజీ తరువాయి)





ఏడేళ్లలో టీఎస్పీఎసి లో పేపర్ లికేజీలతో యూవత జీవితాలను నాశనం చేశారన్నారు. రికుర్మెంట్ ను భ్రష్టు పట్టించడంతో ప్రవల్లిక, రహ్మత్ అనే నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అయ్యారన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక 2.50 లక్షల ఉద్యోగాలు పారదర్శకంగా కల్పించనున్నట్లు తెలిపారు. ఒవైసీ ఒత్తిడికి లొంగిపోయి కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ పాలనలో ముస్లింలకు రాజ్యాంగ విరుద్ధంగా రిజర్వేషన్లు కల్పించారని, రిజర్వేషన్ రద్దు చేసి ఓబీసీ, ఎస్టీ రిజర్వేషన్లు చేస్తామన్నారు. కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు ఒక్కటే అని.. 2జి, 3జి, 4జిగా ఉన్నారన్నారు. 2జి కేసీఆర్, కేటీఆర్, 3జి అంటే ఒవైసీ మూడు తరాలుగా, 4జి అంటే నాలుగు తారలు అంటూ వర్ణించారు. తెలంగాణను 2జి, 3జి, 4జి పార్టీలకు స్వస్తి పలికి.. బిజెపి ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ అంటేనే భ్రష్టు పట్టించే పార్టీ అన్నారు. మిషన్ భగీరథ, ఔటర్ రింగ్ రోడ్డు, మియాపూర్, ఔటర్ రింగ్ రోడ్డు, మద్యం, కాళేశ్వరం, మిషన్ కాకతీయ కుంభ కోణాలు చేశారన్నారు. దళిత ముఖ్యమంత్రి చేస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. మళ్ళీ గెలిచి కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలని చూస్తున్నాడు అన్నారు. తెలంగాణకు మోడీ ప్రభుత్వం రూ.2.50 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేయలేక పోయిందని, మోడీ పాలనలో రామ మందిర నిర్మాణం భూమి పూజ చేశారని, జనవరి 22న రామమందిర ప్రాణ ప్రతిష్ట జరుగుతుందన్నారు. రామ మందిర దర్శనం చేయాలనుకుంటున్నారా.. దానికి ఖరచు అవుతుంది కదా.. బిజెపి గెలిపించండి.. అందరికి ఉచితంగా రామ మందిర దర్శనం చేయిస్తామన్నారు. బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, కార్యవర్గ సభ్యులు వెంకటాద్రి రెడ్డి, అయ్యపరెడ్డి, జిల్లా ఇంచార్జి చందు పాటిల్, రాష్ట్ర స్పోక్ పర్సన్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది. శుక్రవారం నాడు రాత్రి నాగం జనార్దన్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగం కృష్ణా రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, వీరినీ నాగం జనర్దన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగం తిరుపతి రెడ్డి, నాగం సురేందర్ రెడ్డి, నాగపూర్ ఎంపిటిసి శ్రీశైలం తో పటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ లభిస్తోంది
### - ఏఐసీసీ మీడియా కో ఆర్డినేటర్ అన్ష్వామన్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ లభిస్తోందని ఏఐసీసీ మీడియా కో ఆర్డినేటర్ అన్ష్వామన్, ఎన్నారై హైమద్ అన్నారు, శనివారం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని నవాబ్ పేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ముఖ్య మంత్రి కేసీఆర్ కోలుకోలేని రీతిలో ఉన్నారని తెలిపారు. తాము పరిశీలిస్తున్న అబ్జర్వేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన ఆరు గ్యారంటీలను ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారు.దీంతో పాటు నిన్న ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టో లో 64 అంశాలు ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం దోహదపడుతాయి అని పేర్కొన్నారు.బీఆరెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అవినీతి అక్రమాలను అరికట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టీపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు ఖాజామైనోద్దీన్, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు నీల్య నాయక్ , అసెంబ్లీ మైనారిటీ సెల్ నాయకులు సల్లావుద్దీన్ శ్రీహరి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సి-ఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించిన పోలీసులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన పి బాలరాజు సెల్ ఫోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగా సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు ఈనెల 2వ తేదీన బాలరాజు ఇంటిదగ్గర 15 వేల రూపాయల విలువగల సెల్ ఫోను చార్జింగ్ పెట్టి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకొని వెళ్లగా బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్ గుర్తించి బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు బాధితుడు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 40 ఏళ్లలో జరగని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపించారు
### - బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లాల సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** 40 ఏళ్ల ఆంధ్రోల పాలనలో జరగని అభివృద్ధిని మన ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగేళ్లలో చేసి చూపించారని బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లాల సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో, అసెంబ్లీ ఎన్నికల ప్రచార భాగంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లాల సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు కనిపించే కాంగ్రెస్ కావాల ప్రజల మధ్యలో ఉండే ఎమ్మెల్యే ఆల కావాలన అంటూ ఓటర్లను ప్రశ్నించారు. దేవరకద్రలో గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధిని, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమంటూ నియోజకవర్గంలో అభివృద్ధిని చేసి చూపించారని అన్నారు. దేవరకద్ర టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్యాలయం ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుందని, ఎప్పుడు వచ్చినా ఎవరు పనులు చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ 5.వ వార్డ్ మెంబర్ పద్మా వెంకటేష, రాంబాబు, సావిత్ర, రవి, తిరుపతయ్య, శ్రీనివాస్, కొండన్న, కె.వెంకటేష్, ఏం.నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు వెంటనే జీతాలు విడుదల చేయాలి
### - జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్



**ఐజ మేజర్ న్యూస్ :** వి.ఆర్ఏలను రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఇతర డిపార్ట్మెంటులకు సర్దుబాటు చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు నాలుగైదు నెలలు కావస్తా ఉన్న జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు. శనివారం బీసి భవన్ లో ప్రెస్ నోట్ తో మాట్లాడుతూ జీతాలు లేక కుటుంబాన్ని పోషణకు ప్రతిరోజు ఆఫీసులకు వెళ్ళుటకు చార్జీలకు డబ్బులు లేక కూడా కొందరు వీఆర్ఏలు తెలంగాణ వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంతున్నర్ని ఆందోళన వ్యక్తం చేసారు. కొందరైతే మరికొందరు అప్పులు తీసుకొని జీతాలు లేక తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని తట్టే మహేష్ ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని ఆ కుటుంబానికి పెద్ద సీఎం కేసీఆర్ అని కల్వకుంట్ల తారక రామారావు అన్నారు కదా అని గుర్తు చేస్తూ మరి నాలుగైదు నెలలుగా ఈ వీఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు పడతా ఉంటే తెలంగాణకు పెద్ద దిక్కు అయినటువంటి సీఎం కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వానికి వీఆర్ఏలపైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే వీఆర్ఏలకు జీతాలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఏఈ డి ఈ, అదే విధంగా కలెక్టర్ స్పందించి వాళ్లకు ఐడి నెంబర్ ఇవ్వగలరని తట్టే మహేష్ డిమాండ్ చేశారు.

## నేడు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం
### - అలంపూర్ నియోజకవర్గం నాయకురాలు ప్రేమలత పల్లయ్య



**ఐజ మేజర్‌న్యూస్:** ఆలంపూర్ నియోజవర్గ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఆలంపూర్ నియోజక వర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.ఐజ మండల కేంద్రంలోని వారి నివాసంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రేమలత పల్లయ్య మాట్లాడుతూ నేడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు ఆశీర్వదించడానికి ప్రజా ఆశీర్వాద సభా నిర్వహించడం జరుగుతుందని, ఈసభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలంపూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నారని, శాంతినగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనక మైదాన ప్రాంగణంలో కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని అన్నారు.పార్టీ అధిష్టానం సభకు వచ్చే ప్రజలకు వాహనాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారని, ఈ సభకు నియోజకవర్గంలోని ప్రజలు, పార్టీ కార్యకర్తలు, పార్టీ విద్యార్థి విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ మరియు చిన్న గోకరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 22న కోస్గి సీఎం రాక - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**కోస్గి, మేజర్ న్యూస్:** కోస్గి మండల కేంద్రంలో ఈ నెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభాస్థలి, గ్యాలరీలు, ఎలిప్యాడ్ మొదలగునవి ఏర్పాటు చేసే స్థలాలను, పార్కింగ్ ఏర్పాటు, ట్రాఫిక్ డైవర్షన్ మొదలగు ఏర్పాట్లను పరిశీలించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భారీ కేట్స్, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా కోస్గి లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు డిఎస్పీలు కే సత్యనారాయణ, సిఐ జనార్ధన్, ఎస్సై శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## ఏదుల పల్లె నిద్రలో పాల్గొన్న మంత్రి సతీమణి వాసంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి మరొకసారి ఓటు వేసి గెలిపించాలని సతీమణి వాసంతి ప్రజలను కోరారు గోపాలపేట మండలం ఏ దుల అనంతపూర్ గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడు తు ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చిన ఘనత మంత్రి కి దక్కిందన్నారు మరొకసారి ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోదండం రైతుబంధు మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్ వైసీపీ చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యుడు మతిన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


## Format C-1

**Declaration about Criminal Cases:**
(As per the judgment dated 25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil)No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr).
Name and Address of the Candidate: **CHINTHA SAIBABU**
Father's name: **MASHAIAH, R/O H.No. 6-58, Kondanagula Village, Balmoor Mandal, Nagarkurnool District, Telangana state.**
Name of the Political Party: **DHARMA SAMAJA PARTY (DSP)**
Name of the Election: **GENERAL ELECTION TO TSLA -2023.**
Name of the Constituency: **082 ACHAMPET (SC) Assembly Constituency.**
**I, CHINTHA SAIBABU** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| | Pending Criminal cases. | | | Details of about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court | Case No. and Status of case. | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of orders. | Desctription of offence(s) & Punishment Imposed. | Maximum Punishment imposed |
| 01 | J.F.C.M. Achampet. | Cr. No. 19/2022 Balmoor P.S CC No. 225/2022 (For Trails on 08-01-2024) | U/Sec. 447, 427, 153(A) R/w 34 IPC & Sec3 of PDPP Act | NIL | NIL | NIL |

**In the case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.**

**Sd/- CHINTHA SAIBABU**
(82) - Achampet, (DSP) Candidate. Cell: 9676731099

సూర్య
www.suryaa.com
ఆదివారం
19 నవంబరు 2023

## ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎలక్షన్ అబ్జర్వర్ బీపీ చౌహాన్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ అబ్జర్వర్ బీపీ చౌహాన్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలు మరియు పోలింగ్ చిట్టిల పంపిణీ క్షుణ్ణంగా పరిశీలించారు. వీరితోపాటు ఎంపీడీవో, తాసిల్దారు సింధుజ, తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేష్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పేట గడ్డపై దొరల ఆదిపత్యం ఇంకెన్నాళ్ళు! - ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండలం మైనార్టీ కన్వీనర్ మైముద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయం చేస్తుంది. ఒకటే కుటుంబానికి ఇంకెన్ని రోజులు ఓట్లు వేస్తారు. కాంగ్రెస్ పార్టీకి,బి. ఆర్ .ఎస్ పార్టీకి ఓటు వేస్తే దోరల రాజ్యం వస్తుంది అని, అదే ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే బహుజన రాజ్యం వస్తుందని, ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగల శ్రీనివాసులు గెలిపించి, మన బహుజన బిడ్డను అసెంబ్లీకి పంపించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట అసెంబ్లీ నాయకులు అరవింద్, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి రవికుమార్ యాదవ్, మండల కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ తిరుమలేష్, కురుమూర్తి, సురేష్ కుమార్, బాలస్వామి, బాలు, చిన్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్,బి,యస్,కే,ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఉట్కూర్ మేజర్ న్యూస్:** ఉట్కూర్ మండలం లోని నిడుగుర్తి గ్రామం లో శనివారం నాడు ప్రాథమికోన్నత పాఠశాల నిడుగుర్తి లో, ఆర్,బి,యస్,కే, ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులు అందించడం జరిగింది. వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య సంబంధ విషయంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత వాతావరణంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉదయం పూట టిఫిన్ ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదు అని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులతో పాటు వైద్యులు రామకృష్ణ రెడ్డి, సంతోషినీ, ఏ,ఎను, యం,లు వెంకటలక్ష్మి ఉపాధ్యాయ బృందం వెంకటప్ప సలాం సునీత సుజాత లియాకత్ అలీ ఆంజనేయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బజ్జీలు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి



**పానగల్ (మేజర్ న్యూస్):** పానగల్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది సంధ్యారాణి శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మం డల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓ హోటల్ దగ్గరికి వెళ్లిన అభ్యర్థి సంధ్యారాణి ఓటర్ యజమానితో మాట్లాడి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సరదాగా అభ్యర్థి సంధ్యారాణి బజ్జీలు వేస్తూ సందడి చేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో ధర్మ సమాజ పార్టీ ఏర్పడిందన్నారు. కేవలం బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన ధర్మ సమాజ్ పార్టీని ఆదరించాలని కొల్లాపూర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు టార్చ్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఆమె వెంట ధర్మసమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భాజపా నూతన కార్యాలయం ప్రారంభించి, ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం నాడు వనపర్తి నియోజకవర్గంకి బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ప్రచార కార్యక్రమం చేశారు, ముందుగా ఆయన బిజెపి మండల కార్యాలయం ప్రారంభం చేశారు, అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందని, ఆయన ఇంకా గత పాలకుల నిర్లక్ష్యం అనడం ఏ విధంగా సబబు అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి బీద ప్రజల కోసం ఇల్లు నిర్మించుకోవడానికి రెండు లక్షల యాభై వేల యూనిట్లు మంజూరు చేయగా, ఇక్కడ కేవలం దాదాపు 30,000 ఇల్లు మాత్రం నిర్మించి, మిగతా నిధులను పక్కదారి పట్టించారని, అలాగే కరోనా కాలంలో ఎవరు కూడా ఇబ్బంది లేకుండా అందరికీ ఉచితంగా టీకాలు ఇప్పించారని, ప్రజల ఆహారం కోసం అందరికీ ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు సుమారుగా ఎకరాకు 18 వేల రూపాయల వరకు సహాయం అందిస్తుందని అందులో 6000 రూపాయలు కిసాన్ సమన్ యోజన కింద సుమారు 12 వేల రూపాయల వరకు ఎరువుల సబ్సిడీ కింద ఇస్తుందని చెప్పారు. గత పదిఏళ్ళుగా ఎలాంటి ఉద్యోగ కల్పన జరగలేదని, పదేళ్ల నుంచి చదువుకున్న యువత నిరుద్యోగులగా మిగిలారు అని, ప్రజలందరూ ఇది గమనించి టిఆర్ఎస్ పార్టీ వారి మోసపూరిత వాగ్దానాలు చూసి వారికి ఓటు వేయొద్దని యువత ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఎన్నికల తర్వాత తన గెలిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని ప్రభుత్వం తరఫున వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో మంత్రి కూతుర్లు ప్రత్యూష, తేజస్విని



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వలస జిల్లా ను సస్యశ్యామలంగా మార్చిన ఘనత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దేనని కూతుర్లు ప్రత్యష, తేజస్వినిలు చెప్పారు. శనివారం ఖిలఘనపురం మండలం లో నిరంజన్ రెడ్డి కూతుర్లు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు లేక పంటలు పండక ఉన్న గ్రామాలను వదిలిపెట్టి ముంబై వంటి మహా నగరాలకు వలసల వెళ్లిన ప్రాంతం ఖిల్లా ఘనపురం మండలమన్నారు. అలాంటి మండలానికి సాగునీరు తీసుకుని రావడం వల్ల వలసలు చాలా వరకు తగ్గాయని వారు చెప్పారు. స్థానిక నాయకులతో కలిసి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గణప సముద్రం కు నీటిని తీసుకుని వచ్చి అలుగులు పారించడం జరిగిందన్నారు. నాడు వలసలకు నిలయంగా ఉన్న గణపురం ను నేడు వ్యవసాయానికి అడ్డాగా మార్చడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గిరిజనులు




**పానగల్ (మేజర్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మద్దతుగా నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ బడుగు బలహీన వర్గాలను గిరిజనులను పట్టించుకోవటం లేదని నియోజకవర్గ అభివృద్ధి కంటే సొంత అభివృద్ధిపై పెట్టాడని ఆరోపిస్తూ పానగల్ మండలంలోని శాఖాపూర్ తండాకు చెందిన ముగ్గురు వార్డు సభ్యులతొ పాటు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల కేంద్రానికి చెందిన 30 మంది యువకులు మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కాంగ్రెస్ యువనేత జూపల్లి అరుణ్ సమక్షంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జూపల్లి అరుణ్ కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం జూపల్లి అరుణ్ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉద్యమ నేత మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం సకలజనులంతా ఏకమవుతున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అవినీతి అక్రమాలతో సంపాదించిన వందల కోట్ల రూపాయలను వెదజల్లే ఎందుకు కుట్రలు పందుతున్నాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకొని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జూపల్లి కృష్ణారావుకు ఓటు వేయాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన విధంగా 6 గ్యారంటీలను ప్రారంభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాము యాదవ్, నరేందర్ గౌడ్, నేనావత్ నగేష్ నాయక్, బాలస్వామి, రేమోద్దుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూపి ఓటు వేయండి - మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేసీఅర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. శనివారం పట్టణములో వివిధ సామాజి కవర్గాలతో సమావేశమై బి.అర్.ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎం.ఎల్.ఎగా ఉన్నపుడు మౌలిక సదుపాయాలైన రోడ్లు,మంచినీరు,స్కూల్ బిల్డింగ్స్, కమ్యూనిటీ భవనాలు, రెవెన్యూ డివిజన్,100పడకల ఆసుపత్రి,విద్యా సంస్థలు ఏర్పాటు చేశామన్నారు. కానీ నిరంజన్ రెడ్డి ప్రజల మనసెరిగి భవిష్యత్తు తరాల కోసం రోడ్ల విస్తరణ,చెరువుల పునరుద్ధరణ, కలెక్టరేట్, ఇంజనీరింగ్ కళాశాల, 600పడకల మాతాశిశు వైద్యాలయం వంటి ఎన్నో కార్య క్ర మాలను చేపట్టారన్నా రు. వినూత్న ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగిస్తున్న నిరంజన్ రెడ్డికి అండగా నిలబడుదామని అన్నారు. అంతకు ముందు లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు. రావుల వెంట నందిమల్ల.అశోక్,వేణు రెడ్డి,సర్పంచ్ బానుప్రకాష్,సయ్యద్. జామీల్,ముద్దుసార్,కోటన్న ఉన్నారు.

## అలంకార మహోత్సవంలో నియోజకవర్గ పలు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు





**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కురుమూర్తి స్వామి అలంకార మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన ఘట్టమైన అలంకార ఉత్సవం ముక్కెర వంశపు రాజులు బహూకరించిన స్వర్ణ ఆభరణాలను స్వామివారికి అలంకరించడానికి ఆత్మకూర్ స్టేట్ బ్యాంక్ ఇండియా లో భద్రపరిచిన ఆభరణాలను ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పోలీసు బందోబస్తు మధ్య పట్టణానికి చెందిన గాడి వంశస్థులు తలపై ఆరణాలు తీసుకెళ్లి కొత్తపల్లి దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మపురం సంస్థానాధీశులు రాజ శ్రీరాం భూపాల్ ఇంటికి చేరుస్తారు అక్కడినుంచి ఆంబోర్ మధ్యన కాలినడక తో వేలాది భక్తుల మధ్య ఊరేగింపుగా కురుమూర్తి కొండకు తరలిస్తారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుర్వ సంఘం పెద్దలతో బిఆర్ఎస్ సమావేశం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లక్ష్మీ పూర్‌లో శనివారం కుర్వ సంఘం పెద్దలతో టిఎస్‌టిపిసి మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్చార్జి దేవరి మల్లప్ప ప్రత్యేకంగా సమావేశమయ్యారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ఎస్ రాజేందర్ రెడ్డికి కుర్వ సంఘం తరపున మూకుమ్మడిగా మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. స్థానిక బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సర్పంచ్‌రామ్మోహన్, ఎంపీటీసీబాలరాజు, ఉపసర్పంచ్ బాలప్ప కుర్వకుల సంఘం పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బురాన్ గడ్డలో కాంగ్రెస్ ప్రచారం



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో బురాన్ గడ్డ వీధిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వాకిటి శ్రీహరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ నూరోద్దీన్ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సునామీ కొనసాగుతుందని, పట్టణంలోని వాడ వాడల్లో కాంగ్రెస్ అభ్యర్థికి జనం నీరాజనం పడుతున్నారని,శ్రీహరి గెలుపుతో మక్తల్ ముఖ చిత్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,మక్తల్ ప్రజలు శ్రీహరిని, అత్యదిక మెజారిటీతో గెలిపించాలని,కోరారు, ఈ ప్రచారంలో యన్.యస్.యు.ఐ మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అఫ్రోజ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రహ్మాన్,నయుం,రహీమ్, అలీం,సద్దాం,ఇమ్రాన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే మామ



**కోస్గిటౌన్ మేజర్ న్యూస్ :** కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మామ జగన్నాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిర్జాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఆర్జెడి జగన్నాథ్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జూబ్లీహిల్స్ లోని టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ కండువా కప్పుకున్నారు. 2018 ఎన్నికల్లో పట్నం నరేందర్ రెడ్డి గెలుపులో అన్ని తానై చూసుకున్నాడు..

## కృష్ణలో బిఆర్ఎస్ ప్రచారం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నికల నేపథ్యంలో జోరుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. శనివారం గుడేబల్లూర్, టైరోడ్, చేగుంట, ఖాన్ దొడ్డి, కృష్ణ ఆయా గ్రామాల్లో సర్పంచ్ అధ్వర్యంలో సిఎం కెసిఆర్ సారథ్యంలో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో రామన్నను ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు, చేగుంట సర్పంచ్ వై.శివప్ప మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కారు సర్కారు మనదే అని మక్తల్ అబివృద్ధి చిట్టెం రామన్న తోనే సాధ్యమన్నారు. గజ్జి ఆంజనేయులు, అమ్రేష్, విజయప్ప గౌడ ,అశోక్, రాజుల ఆశిరెడ్డి, మోనేష్, శివరాజ్ పాటిల్, అబ్దుల్ ఖాదర్, తిప్పయ్య, మహాదేవ్, నాగప్ప, గిరిజోషి, కృష్ణ, నషీర్, నర్సప్ప, నాగేష్, ప్రభూ, వెంకటేష్, అజీజ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా రెండోవ దశ ర్యాండమైజేషన్ పూర్తి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 30న జరిగే కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు శనివారం కల్వకుర్తిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు ౖటెతులంగ్ పమయే, సంబంధిత అధికారులు, పోలింగ్ సిబ్బంది తో కలిసి రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆర్వో వెల్లడించారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విలువల్లేని రాజకీయాలు మంచిది కాదు

**- డబ్బులతో అందర్నీ కొంటాను అనే తీరు దురదృష్టకరం - వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేయమని కోరుతున్నాను**

**- మా పార్టీలోని చెత్త కాంగ్రెస్‌లోకి వెళ్ళింది - జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సి.లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మనిషి డబ్బులు సంపాదించినంత సులువుగా విలువలను సంపాదించలేడని, విలువలు లేని రాజకీయాలు ఈ సమాజానికి అంత మంచిది కాదని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలు పూర్తిగా చెడిపోతున్నాయని, ముఖ్యంగా జడ్చర్ల నియోజకవర్గంలో డబ్బుతోటి రాజకీయాలు నడుస్తున్నట్టుగా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయని ఆరోపించారు. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థి వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేయాల్సిందిగా ప్రజల్ని కోరుతున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీకి కేవలం రెండుసార్లు అధికారం ఇచ్చి మార్పు కావాలి అనేవాళ్ళు 11సార్లు కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని 55 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నీళ్లు, విద్యుత్, కనీస అవసరాలు కూడా తీర్చలేకపోవడంతో వలసలు వెళ్లారని, తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో తిరిగి వచ్చారని, ఇక్కడే ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకున్నారని అన్నారు. గతంతో పోలిస్తే వ్యవసాయం ఎంతో మెరుగుపడిందని, దాంతో అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు లభించి తలసరి ఆదాయం పెరిగిందని , కొనుగోలు శక్తి కూడా పెరిగిందని అన్నారు. నియోజకవర్గంలో తాను చేసినంత అభివృద్ధి ఎవరు చేయలేదని, నిజానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఇంటి దగ్గర కూర్చొని ఓట్లు అడగాల్సిన పరిస్థితి తమదని సమర్థించుకున్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు రాజకీయమంటే డబ్బులతోనే నడుస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మద్యం అలవాటు చేసి ప్రచారంలో తిప్పుకుని యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, 30 రోజుల ఎన్నికల ప్రచారం అనంతరం మద్యానికి అలవాటు పడిన యువత పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనను, 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనను ప్రజలు అర్థం చేసుకోవాలని, గెలవడం కోసం నాయకులు మాట్లాడే విషయాలను, అవలంబిస్తున్న విధానాలను గమనించాలని, మంచి పనులు చేసే నాయకులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నాయకులు తన ముఖ్య అనుచరులు పార్టీలు మారుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ చిల్లర రాజకీయాలకు కొందరు తెరలేపుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, విలువలు కోల్పోవద్దని హితవు పలికారు. ఓటరుని కూడా కొంటాం, నాయకులనైనా కొంటాం, అధికారంలోకి రావడానికి గర్వం పనికిరాదని అన్నారు. రాజకీయాలు చేయాలని సూచించారు. కొందరు తమ పార్టీ నుండి వేరే పార్టీలోకి మారిన విషయం వాస్తవమే అయినా తమకు నష్టం లేదని అన్నారు. తమ పార్టీలోని చెత్త మాత్రమే కాంగ్రెస్ లోకి వెళ్లిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదిమి శివకుమార్, పిట్టల మురళి, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, నందకిషోర్, ఉమా శంకర్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రత మనందరి బాధ్యత : ప్రధానోపాధ్యాయులు 'గోపాల్ రెడ్డి'



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ విద్యాశాఖ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (పిటియం) మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఈ నెల బాలల దినోత్సవం జరుపుకునే నెల అవ్వడం చే తెలంగాణ విద్యాశాఖ,నవంబర్ 14-20 వరకు,వారం రోజులు పిల్లల భద్రతా వారంగా జరుపుకోవాలని సూచించిన విషయాన్ని తెలియజేశారు. పోస్టర్ సహాయంతో అందులోని సూచనలను, సలహాలను తల్లిదండ్రులతో పంచుకున్నారు. పిల్లల భద్రత మన బాధ్యత అంశానికి సంబంధించి తల్లిదండ్రులకు ఏవైనా ప్రశ్నలు, సందేహాలు ఉన్నట్లయితే ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకొని, అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. పిల్లల భద్రత గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాం కాబట్టి, వారికి ఒక సురక్షితమైన వాతారాణాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పిల్లల భద్రత కోసం పాటుపడతాను, వారు ఎదగడానికి సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తాను,అని ప్రమాణం చేహించారు.ఈ సమావేశంలో యస్.యం.సి చైర్మన్ సుజాత దేవేంద్రమ్మ' ఉపాధ్యాయ బృందం 'విధూర్ కుమార్ రవీందర్ రెడ్డి మారుతి రామ్ కిరణ్, వరుణ్ కుమార్, మహేశ్వరి' లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చాకే మత్స్యకారుల అభివృద్ధి కృషి

**- మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**



**కోస్గిటౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ముదిరాజుల అభ్యున్నతి కోసం మత్స్య శాఖ సొసైటీలను ఏర్పాటు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నామని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, సమాచార, జల వనరుల, సుగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఏబికే ఫంక్షన్ హాల్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన%శీ% కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మత్స్యశాఖకి అధికారం వచ్చేటట్లు చేసుకున్నాం. మత్స్యకారుల కోసం మోటార్ సైకిల్లు,బులోరో వాహనాలు సైతం పంపిణీ చేశారన్నారు. పుణ్యక్షేత్రాల్లో సైతం ముదిరాజుల భవనాలు నిర్మించేందుకు కృషి జరుగుతుందని అన్నారు. పాలమూరు జిల్లాలో పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామన్నారు. కొడంగల్‌లో 1.16 ఎకరాల విస్తీర్ణంలో రూ. 2 కోట్లతో మత్స్యకార భవనాలు మంజూరు చేశాము. కోస్గిలో 30 లక్షలతో ముదిరాజుల భవనం శంకుస్థాపన చేశామన్నారు. రెండు మాటలు మాట్లాడుతున్న రేవంత్..నియోజకవర్గ ప్రజలకు మాయ మాటలు చెప్పి, జిమ్మిక్కులతో గెలిచేందుకు రెండు మాటలు మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గతంలో కొడంగల్ నాకు గౌరవం ఇచ్చిందని, రాజకీయ భిక్ష పెట్టిందని, చస్తే నన్ను కొడంగల్ లోనే బొంద పెట్టాలని అన్నాడు... ఇప్పుడు కామారెడ్డి లో పోయి గెలిచిన.. ఓడిన... కామారెడ్డి లోనే ఉంటానని అంటున్నాడని అన్నారు. ఇక్కడ ఒక మాట అక్కడ ఒక మాట చెబుతున్నాడు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసియోద్దీన్, ఎన్నికల ఇంచార్జ్ కిషన్ రావు, ఫైనాన్షియల్ డైరెక్టర్ సలీం, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్ ,దౌల్తాబాద్ జడ్పిటిసి మైపాల్, మాజీ జెడ్పిటిసి బాల్ సింగ్, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్ , మున్సిపల్ అధ్యక్షులు మేకల రాజేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ తదితరులు ఉన్నారు. కోస్గి ఫోటో రెండు. మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. హాజరైన ముదిరాజులు.

## ప్రజలకు సేవ చేయడమే ప్రధాన కర్తవ్యం : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని...చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వాకిటి శ్రీహరి కోరారు. మఖ్తల్ పట్టణంలోని చెన్నకేశవ నగర్ లోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఖానాపూర్ గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖానాపూర్ ప్రజలు ఆది నుంచి తనకు మద్దతు పలుకుతున్నారని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ తరువాత ఆత్మకూరు మండలం కేంద్రంలో జరిగిన కురుమూర్తి జాతర సందర్భంగా ఆభరణాల ఊరేగింపునకు హాజరయ్యారు. ఇటు క్రిష్ణ, మాగనూరు మండలాల్లో కాంగ్రెస్ తరపున బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, గడ్డంపల్లి హనుమంతు, కోళ్ళ వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు నిర్ణయించే సత్తా ముదిరాజ్‌లకు ఉంది : కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** గెలుపు ఓటములు నిర్ణయించే సత్తా ముదిరాజ్ లకు ఉందని మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్నగర్ పట్టణంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలుస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఒక్క ముదిరాజ్ బిడ్డకు కూడా ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకుండా అవమానించిందని ఆయన అన్నారు. నాపెళ్లి రోజు సందర్భంగా ముదిరాజ్ సమాజం నాకు ఇచ్చిన కానుకగా భావిస్తున్నాను, తప్పకుండా మన మహబూబ్ నగర్ యంపి సీటును ముదిరాజ్ సమాజానికి కేటాయించే విషయంలో నేను కృషి చేస్తాను అని ఆయన అన్నారు. నేను యెన్నం శ్రీనివాస్ రెడ్డిగా కాకుండా మీ అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా మీ అందరి సమస్యలు పరిష్కారిస్తాను అని ఆయన అన్నారు.

## 60 కిలోల నల్లబెల్లం నవగ్రసం పట్టివేత కేసు నమోదు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** శనివారం సాయంత్రం కర్ణాటక నుండి తరలిస్తున్నటువంటి 60 కేజీల నల్ల బెల్లం, నవసాగ్రం, పటిక యానగుంది నుండి కాన్కుర్తి వైపు వెళ్లే రోడ్డుపై ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది నిందితుడు మమదా బాద్ తరలిస్తున్నట్టు ఎక్సైజ్ ఎస్ఐ శ్రీకాంత్ తెలపారు అట్టి వ్యక్తి పై కేసు నమోదు చేశామన్నారు.

## డాబిఆర్ వర్సిటీ విద్యార్థులకు నేటి నుండి ప్రత్యక్ష తరగతులు

**మహబూబ్‌నగర్‌విద్యా విభాగంమేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ, బిఎ,బీఎస్సీ, బీకాం గ్రూపు విద్యార్థులకు సెమిస్టర్ 3 మరియు 5 ప్రత్యక్ష తరగతులు నేటి నుండి నిర్వహిస్తామని యం.వి.ఎస్ భుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా .కె. పద్మావతి మరియు రీజనల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తరగతులు ఉదయం 9:00 గం? నుండి సాయంత్రం 5:00 గం? వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు, కౌన్సిలర్లు తరగతులకు తప్పక హాజరు కావాలని అన్నారు. విద్యార్థులు తమ ఐడెంటిటీ కార్ట్, పీజులు చెల్లించిన రసీదులు మరియు యూనివర్సిటీ అందించిన పుస్తకాలతో తరగతులకు హాజరవ్వాలన్నారు. పూర్తిసమాచారం కొరకు సెల్ 7382929609 కు సంప్రదించవచ్చు.

## పనిచేసే వారికి అవకాశం ఇవ్వండి - ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డ



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మండల కేంద్ర ము మహమ మ్మదాబా ద్‌లో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతి మారెడ్డి జోరుగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఉద యం నుండి గడపగడ పకు తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసుకుంటున్నా అభివృద్ధి మరియు సంక్షేమాన్ని గమనించాలని, పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో మా మామ అయినా హరీశ్వర్ రెడ్డిని గెలిపించిన విధంగానే తమకు సహకరించాలని అందుకు అనుగుణంగానే మేము పనిచేస్తామని అందుకుగాను భారీ మెజారిటీతో మహేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పార్వతమ్మ, షేక్పల్లి మాజి సర్పంచ్ , మంగంపేట సర్పంచ్ , చంపా బాయ్ , నాయకులు రాజేశ్వర్, బాలవర్ధన్, సాబీర్, గోవర్ధన్, కేశవులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి ,టిఆర్ఎస్ పార్టీ గిరిజన యువకులు

**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఉబ్బడి తండా గ్రామపంచాయతీ లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పురం దాస్, విటల్ నాయక్ సమక్షంలో బిజెపి, భీ ఆర్ఎస్ పార్టీ గిరిజన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, రాము నాయక్, సంపత్, లక్ష్మణ్ నాయక్, సంపత్ అఖిల్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చావును లెక్కచేయకుండా తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించా - మాజీ ఎంపీ మందా జగన్నాథం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి ఆలయాలను మాజీ ఎంపీ మందా జగన్నాథం దర్శించుకున్నారు. మాజీ ఎంపీ మంద జగన్నాథం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన అనంతరం బీచుపల్లి కి వచ్చిన మాజీ ఎంపీ మందా జగన్నాథం కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా ఘన స్వాగతం పలికారు ఆలయాలను దర్శించుకున్న అనంతరం బైక్ ర్యాలీతో బీచుపల్లి నుండి స్వగ్రామం అయిన కొండేరు గ్రామానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా చేరుకున్నారు. మాజీ ఎంపీ మంద జగన్నాథం మాట్లాడుతూ నిరంతరపోరాటం చేసిచావును లెక్కచేయకుండా గుండా ఆపరేషన్ చేసుకున్నా కూడా ఆంధ్ర ప్రాంత ఎంపీలను అడ్డుకొని తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించా 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిరంకుశత వాదంసామాన్య జనానికి అందుబాటులోని లేని నాయకత్వం అలంపూరు లో నాయకత్వం మంచి వ్యక్తుల చేతుల్లో ఉండాలి. ఈ కార్యక్రమంలో మందా శ్రీనాథ్. పోతురాజు సోమనాద్రి. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు అలంపూర్‌కి ముఖ్యమంత్రి రాక



**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గానికి ముఖ్యమంత్రి రానున్నారు. శాంతి నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనక మైదానంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరె డ్డి మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు అధ్యక్షతన జరిగే అలంపూర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకుడు రఘు సాగర్ తెలిపార ఎర్రవల్లి మండల కేంద్రం నుంచి టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని తెలిపారు.

## చిట్టెం రామన్నను గెలిపించండి - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాల్సిందిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ అన్నారు శనివారం మండల పరిధిలోని రుద్రసముద్రం, గొల్లపల్లి,గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించినరు . ఈ ప్రచారంలో రుద్రసముద్రం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,ఎంపిటిసి వెంకటయ్య, హుస్సేన్ పాషా, వెంకటప్ప, హనుమంతు, గొల్లపల్లి బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్, తమ్మన్న,మక్తల్ బిఆర్ఎస్ నాయకులు బండారి ఆనంద్, ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ప్రచారం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో వివిధ బూతు స్థాయిలో ఇబ్రహీం పట్నం పెద్ద చింతకుంట గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు .ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ. ఎంపీపీ శ్రీకాళ రాజ వర్ధన్ రెడ్డి. వైస్ ఎంపీపీ రవికుమార్. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. మండల కోఆప్షన్ మెంబర్ మతిన్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ .చెన్నకేశవ గౌడు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో నాయకుల ముమ్మర ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కసిరెడ్డి గెలుపు ఈ ప్రాంత అభివృద్ధి కి మలుపు అని శనివారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు, ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కసిరెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ తోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు, బిజెపి, బిఆర్ఎస్, నాయకుల మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, చిన్న రాం రెడ్డి, ఎజాస్, గోరటి శ్రీనివాసులు, శేఖర్, గోపాల్, హనుమా నాయక్, రాహుల్, పాండు రంగా రెడ్డి, సంతు యాదవ్, సుభాన్ రేష్మ, దాస్య నాయక్, శంకర్ నాయక్, ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈఓ



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ గని,సిఎంఓ రాజేందర్ కుమర్ ఆకస్మిక సందర్శించారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రులు సమావేశంలో డిఈఓ పాల్గొని విద్యార్థులు చదువు సామర్థ్యాలు, క్రమశిక్షణ సర్వతోముఖాభివృద్ధి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాపరమైన పురోగతి, హాజరు, పిల్లల ప్రవర్తన, చదువు, క్రమశిక్షణ ఇతర అంశాలను తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులతో చర్చించి పిల్లల చదువు, పరీక్షల ఫలితాలు తెలుసుకోవడంతోపాటు మధ్యాహ్న భోజనం అమలు తీరును తల్లిదండ్రులు స్వయంగా పర్యవేక్షించవచ్చున్ని తల్లిదండ్రులకు సూచించారు. ఆనంతరం డిఈఓ10 తరగతి విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించేందుకు జీవ , భౌతిక శాస్త్ర ప్రశ్నలు అడిగగా విద్యార్థులు సమాధానాలు చెప్పగ విద్యార్థులను అభినందించారు.కాబట్టి ప్రతి నెలా నిర్వహించే ఫేరెంట్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగా హాజరుకావలని డిఈఓ తెలిపారు. పాఠశాల ఎఫ్ ఎస్సి ప్రధానోపాధ్యాయులు సి.నాగరాజు, ఉపాధ్యాయులు షాహిన్, రాఘవేంద్ర, గోపాల్, రేణుక, రంగారావు, నాగరాజు, సిఆర్పి అమీన్ రెడ్డి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాంతినగర్‌కు సీఎం కేసీఆర్ రాక

**మానవపాడు మేజర్‌న్యూస్:** గులాబీ దళపతి సీఎం కేసీఆర్ ఆదివారం జోగులంబా గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్‌లో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. సీఎం కేసీఆర్ దీవెనలతో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే సభను నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు,పార్టీ శ్రేణులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ వేదికను ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు, నాయకులు చల్లా అగస్త్య రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి తదితరులు పరిశీలించారు. సభకు తరలి వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ,అవాంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 12 గంటలకు సభ వేదిక దగ్గరకు చేరుకుంటారని వారు తెలిపారు.

## మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా రఘుపతిరెడ్డి



**మక్తల్, మేజర్ న్యూస్:** టీపీసీసీ నుంచి మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కొనగట్టుపల్లి గ్రామానికి చెందిన రఘుపతి రెడ్డి ని మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ శనివారం గాంధీభవన్ లో టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు టీపీసీసీ మీడియా కోర్డినేటర్ బుర్కా వచన కుమార్ నుండి నియామక పత్రం అందుకున్న సందర్బంగా నా మీద నమ్మకంతో నాకీ పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ కొరకు అహర్నిశలు పనిచేస్తానని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈ సందర్బంగా వారికీ రఘుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండలంలో అన్ని గ్రామాలు, అభివృద్ధి చెందా యని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలో నీ మద్దూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి మధుసూదన్ పర్యటించి, గ్రామాలలో ఉన్న ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిఎం ఆర్‌కు ప్రత్యేకంగా గజమాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ ఏర్పాటు చేశారు జిఎంఆర్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు బాల్ రెడ్డి బి ఆర్ఎస్ నాయకులు సలీం తో పాటు 20 మంది కార్యకర్తలు జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రామన్ గౌడ్ విమలన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓటరో జాగ్రత్త మోసపోతే గోసాపడతాం



**ఐజ మేజర్ న్యూస్ :** నవంబర్ 30న జరగ నున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ పీపుల్స్ జెయింట్ యాక్షన్ కమిటీ పిలుపు. రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ. ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగి స్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగడదాం. బారాస ఉద్యమ పార్టీగా చెప్పు కొని రాజకీయ పార్టీగా మారింది ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా తుంగలో తొక్కింది.తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ. ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలము కరపత్రము విడుదల చేయడం జరిగింది పాల్గొన్న వ్యక్తులు సిఎల్సి విజయభాస్కర్ . తెలంగాణ రైతాంగ సమితి జి గోపాల్ ఐజా నాయకులు భీముడు మధు గౌడ్ ఆంజనేయులు రామన్న తదితర రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : కాంగ్రెస్ యువ నాయకుడు పడగంటి వెంకటేష్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** శనివారం ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా ప్రజలు భ్రమరతం పడుతున్నారన్నారు, కెసిఆర్ పాలనకు ప్రజలు విసిగిపోయారని, ప్రజల చూపు కాంగ్రెస్ వైపే ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, మాయ మాటలతో పబ్బం గడుపుతున్న కెసిఆర్ మాటలు ఇప్పుడు వినేస్థితిలో ప్రజలు లేరన్నారు, కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో నెరవేర్చారా అని ఆయన ప్రశ్నించారు, బిజెపి, బీఆర్ఎస్ ఓకే గూటిపక్షులని వాళ్ళ మాటలు ప్రజలు మళ్లీ నమ్మొద్దని ఆయన పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని గడీల పాలన నుండి విముక్తి చేయాలన్నారు, రాష్ట్రం, దేశం, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు, పేద ప్రజలు భవిష్యత్తు తరాలు బాగుపడాలంటే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

## పియులో చెస్ స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక

**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు మునివర్సిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్ లో సౌత్ జోన్ ఇంటర్ యునివర్సిటీ ఆలిండియా టోర్నమెంట్ విభాగంలో స్త్రీ, పురుష జట్లను ఎంపిక చేసినట్లు యూనివర్సిటి పిడి డా వై. శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు అన్న యునివర్సిటి డిసెంబర్ మొదటివారం తమిళనాడులో నిర్వహించే సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో చెస్ కోచ్ హేమంత్ కుమార్, కవిత, శ్వేత, ప్రసన్నలు పాల్గోన్నారు. ఇనెల 23న యోగా, 24 న ఫూట్ బాల్ పోటీలు, 25 న ఖో-ఖో పోటీలు నిర్వహిస్తామని పిడి శ్రీనివాసులు తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది రెండోవ దశ ర్యాండమైజేషన్ విజయవంతంగా పూర్తి - కలెక్టర్ పి ఉదయ్ కుమార్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లాలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేస్ మిశ్రా, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఉదయ్ కుమార్ పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్, అచ్చంపేట, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలతో పాటు కల్వకుర్తి పరిధిలోని 103 పోలింగ్ కేంద్రాలకు, జడ్చర్ల పరిధిలో 22 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 826 ఉన్నాయని, కొల్లాపూర్ నియోజకవర్గం లోని వీపనగండ్ల, పాన్ గల్ చిన్నంబావి మండలాల పరిధిలోని 114 పోలింగ్ కేంద్రాలు వనపర్తి జిల్లాలో ఉన్నాయని వాటికి సిబ్బందిని వనపర్తి జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఉర్కొండ మండలంలోని 22 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని కూడా ఇక్కడినుంచే కేటాయిస్తామన్నారు. మొత్తం 826 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్అధికారి, ఓపిఓలను 3964 మంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 991 మంది ప్రిసైడింగ్ అధికారులు, 991 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1982 మంది ఓపిఓలను పారదర్శకంగా ఎన్ఐసీ హైదరాబాద్ వారు రూపోందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేశామని కలెక్టర్ ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎలక్షన్ సెక్షన్ సూపరిండెంట్ జాకీర్ అలీ, మ్యాన్ పవర్ నోడల్ అధికారి కార్తీక్ కుమార్, ఈ .డి.యం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వ్యక్తిగత భద్రత అందరి బాధ్యత - ఆర్జేడి విజయలక్ష్మి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశములను తనిఖీ చేయడానికి ఆర్జేడి విజయలక్ష్మి జడ్చర్ల మండలంలో పర్యటించారు.ఆర్ జె డి కావేరమ్మపేట తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలము మరియు పోలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆర్జెడి మాట్లాడుతూ ,విద్యార్థులకు బడిలో మరియు గ్రామంలో ఇంటిలో వ్యక్తిగత భద్రతను కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉపాధ్యాయుల పైన సమాజం పైన ఉన్నదని తెలియజేసారు. సమాజంలో ఎదురవుతున్న అసాంఘిక కార్యక్రమాలనుంచి విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యంగా తల్లులపైన ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేసినారు. ప్రతిరోజు విద్యార్థులతో తమ పిల్లలతో కనీసం ఒక గంట సమయాన్ని గడపాలని తల్లిదండ్రులకు సూచించినారు. బడిలో నేర్చుకున్న పాఠాలపైన హెూంవర్క్ పైన విద్యార్థులతో చర్చించవలెనని వారు ఏదైనా విషయాలను ఉపాధ్యాయులతో చర్చించడానికి ఇబ్బందులు ఎదురైతే వాటిని తల్లిదండ్రులు సరి చేయవలెనని సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఉన్నప్పుడే విద్యార్థుల పురోభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపినారు. సందర్భంగా ఆర్జెడి గారు విద్యార్థుల యొక్క ఆసక్తులను అడిగి తెలుసుకున్నారు వారి వ్యక్తిగత నైపుణ్యాలను పరిశీలించి, అభినందించారు. తల్లిదండ్రులందరూ ఓటు హక్కును వినియోగించుకునవలెనని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మంజులా దేవి, సి ఎం ఓ బాలు యాదవ్ బైకాని, సెక్టోరియల్ అధికారి గోవర్ధన్ గౌడ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలస్వామి, మాధురి ఎస్ ఎం సి చైర్మన్లు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల విధుల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమని , పోలింగ్ రోజు ఇవిఎం ల ద్వారా మాక్ పోల్ నిర్వహణ పై పూర్తి అవగాహన కలిపించు కోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు జిల్లా లో అలంపూర్, గద్వాల నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొనే సెక్టోరియల్ అధికారులకు బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ లపై శిక్షణ, కమీషనింగ్ పి పి టి ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు ఉదయం జరిగే మాక్ పోల్ నిర్వహణపై ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి అలంపూర్ నియోజకవర్గంలో 31 మంది సెక్టరియాల్ అధికారులు ఉంటారని,13 మంది అభ్యర్థులకు ఒకే బ్యాలెట్ యూనిట్ ఉంటుందని, గద్వాల్ నియోజకవర్గం లో 35 మంది సెక్టరియాల్ అధికారులు ఉంటారని, 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్ ఉంటాయని , దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సిరియల్ నెంబర్ ప్రాపర్ గ చెక్ చేసుకోవాలి, అడ్రస్ ట్యాగ్స్ ముందే పిలప్ చేసి పెట్టుకోవాలి, బ్యాలట్ యూనిట్ లోపల ఎమ్మున్నది ఏజెంట్ల కు చూపించాలని , ఫార్మాట్ లో నోట్ చేసుకొని పి ఓ డైరీ రాసుకొని రిజిస్టర్ రాయాల్సి ఉంటుందని అన్నారు. ఓట్లు "0 " ఉండాలి , వి వి ప్యాట్ లో స్లిప్స్ కరెక్ట్ ఉండేటట్లు చుసుకోవలన్నారు. పోలింగ్ నిర్వాహణ పై పూర్తి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, అదనపు కలెక్టర్( లోకల్ బాడీస్) అపూర్వ చౌహాన్, అలంపూర్ ఆర్ఓ డీ చంద్రకళ సెక్టరియాల్ అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** 30 సంవత్సరాల అవినీతి పాలనలో పేదల ప్రజల బియ్యాన్ని కాజేసి బియ్యం రెడ్డిగా అపవాది మూటకటుకున్న నాగం జనార్దన్ రెడ్డి 10 సంవత్సరాలు వంద్రు మట్టి తరలింపులో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మర్రి జనార్దన్ రెడ్డి మరోవైపు వచ్చి నాగర్ కర్నూల్ ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారని బియ్యం రెడ్డి బియ్యం మట్టి జనార్దన్ రెడ్డిలకు నాగర్ కర్నూల్ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం లట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాండాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గత 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో కూచుకున్న కుటుంబానికి ఏ ఒక్క చిన్న మచ్చ కూడా లేదని పదవులు లేకున్నా నాగర్కర్నూల్ ప్రజల మధ్యలోనే ఉన్న కూచుకుల వారసుని నాగర్కర్నూల్ ప్రజలు గొప్ప మనసుతో ఆశీర్వదించాలని వేడుకున్నారు రాబోయే ఎన్నికలలో నాగర్కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తూమ్ అరచరణ్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో పనిచేసే ప్రతి ఒక్క అధికారి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో పని చేసే ప్రతి ఒక్క అధికారి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం వనపర్తి ఐడిఓసి కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో ఎన్నికలలో పనిచేసే వివిధ శాఖల అధికారులతో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావుతో కలిసి సమావేశమైన వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్నికలలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12 దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వనపర్తిలోని ఐడిఓసి అధికారులు, సిబ్బంది, తాసిల్దారులు, ఎంపీడీవోలు, అబ్జర్వర్లకు ఉన్న అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి అధికారి ఫామ్ 12ను దరఖాస్తు చేసుకోవడం వల్ల తమ ఓటును సులువుగా సజావుగా వేయవచ్చని సూచించారు. గ్రామాలలో సి- విజిల్ యాప్ పోస్టర్లను విస్తృతంగా ప్రసారం కల్పించేలా అతికించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలు నిజాయితీగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరిగేందుకు ప్రతీ అధికారి, సిబ్బంది సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, జిల్లా నోడల్ అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు ముమ్మరం చేయండి - కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం మంతటి గడ్డ, తాడూర్ మేడి పూర్ వద్ద గల సర్వేలైన్స్, (ఎస్ఎస్‌టీ), బృందాల చెక్ పోస్ట్ తనిఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. వాహనాల తనిఖీ, జప్తులపై అధికారులకు పలు సూచనలు చేశారు. చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు పక్కాగా నిర్వహించాలని, తనిఖీ సమయంలో నగదు, మద్యం, రాజకీయపార్టీల ఉచితాలు, తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. నగదుకు సంబంధించి రూ.50వేల కంటే ఎక్కువ రూ.10 లక్షలవరకు రసీదులు చూపించాలని, రూ.10 లక్షలు దాటితే సంబంధిత రసీదులు ఉన్నప్పటికి నగదు, వాహనాన్ని జప్తు చేయాలని ఆదేశించారు. అంబులెన్సను సైతం తనిఖీ చేయాలన్నారు. తనిఖీలు అంశాన్ని క్షుణ్ణంగా రికార్డ్ చేయాలని ఆదేశించారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం 247 మరియు,248 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాల్లో టాయిలెట్స్, దివ్యాంగులు, వృద్ధులకు ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లోకి వచ్చేందుకు ర్యాంప్‌లు, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లను గమనించారు. పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. బి ఎల్ ఓ లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ ఓటర్ స్లిప్పులను అందజేయాలని ఆదేశించారు. 247 పోలింగ్ కేంద్రంలో 1002 ఓటర్లు ఉన్నారని నేటి వరకు 358 మంది ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని,248 పోలింగ్ కేంద్రంలో ఉన్న955 మంది ఓటర్లకు ఇప్పటివరకు 296 మంది ఓటర్లకు స్లిప్పులను అందజేసినట్లు తాహసిల్దార్ ప్రమీల కలెక్టర్కు వివరించారు. ఆయన వెంట తాడూరు మండల తహసిల్దార్ ప్రమీల సంబంధిత బూత్ లెవెల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అందరు మెచ్చిన మేనిఫెస్టో -కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన మ్యానిఫెస్టో కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీగత పది సంవత్సరాలుగా నిరుద్యోగులను మోసం చేసేందుకు తపించింది కానీ, వారి సమస్యల్ని పరిష్కరించడానికి ఒక్క రోజు కూడా ప్రయత్నం కూడా చేయలేదు అని ఆయన అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచారు అని ఆయన తెలిపారు. అలాగే బిసి వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో కార్పొరేషన్ కు 50 కోట్ల రూపాయలు, యంబిసి కులాల కు షాపింగ్ కాంప్లెక్స్, ముదిరాజ్ కులస్తుల కు బిసి డి నుంచి బిసి ఎ కు మార్పు, గొల్ల కురుమలు కు రెండో విడత గొర్రెల పంపిణీ, రోజుకు సోదరులకు 10 లక్షల ఆర్థిక సహాయం జర్నలిస్టు లో సంక్షేమం, కొత్తగా నాలుగు ఐఐఐటీల ఏర్పాటు, తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తాం అని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 2 నుంచి జాబ్ క్యాలెండర్ ప్రారంభం కానుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, జహీర్, సి జె బెనహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



**వెల్దండ :** మండల కేంద్రములో సోమవారం జరిగే బిజెపి బహిరంగ సభ సమావేశానికి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా రానున్నారు ఈ సందర్భంగా బహిరంగ సభ స్థలాన్ని స్థానిక సిఐ. సోమ నరసయ్య. ఎస్సై శ్రీనివాస్ తో కలిసి బిజెపి నాయకులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి. బిజెపి మండల అధ్యక్షులు విజయేందర్ రెడ్డి. రాష్ట్ర నాయకులు చిందం కృష్ణయ్య కురుమ. మాజీ ఎంపిటిసి సభ్యులు జంగయ్య యాదవ్. శ్రీనివాసులు. ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు పరమేష్ గౌడ్. నాయకులు రామకృష్ణ. శ్రీనివాస్ రెడ్డి. బాలకృష్ణ. చంద్రశేఖర్. మల్లికార్జున్. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం

**- టిఆర్ఎస్ అభ్యర్థి అసెంబ్లీలో మాట్లాడే అర్హత ఉందా? - ఎస్సీ నియోజకవర్గంలో రెడ్ల పెత్తనం ఏమిటి?**
**- గ్రామంలో భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ - మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి**
**- భారీ ఎత్తున టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక**









**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం అని అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ముందుగా అల్లంపూర్ లోని జడ్పిటిసి శంషా ఇస్మాయిల్ ఇంటి నుండి ద్విచక్ర వాహనాలపై అల్లంపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి కార్యకర్తలతో ద్విచక్ర వాహనాలతో భారీ ఎత్తున గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ హరిత టూరిజం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కొరకు రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు 1200 మంది విద్యార్థులు తమ ప్రాణ త్యాగాలను చేసుకోవడంతో కరుణించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ తెలంగాణ ప్రజలను దాదాచేసి తన కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చుకొని ప్రజలకు వెన్నుపోటు పొడిచి లక్షల కోట్లు సంపాదించుకున్నాడని అన్నారు. 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం ద్వారా ఆగమాగం అయిందని అన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్కరు కెసిఆర్ పరిపాలనలో ఎంతో నష్టపోయారని అటు నిరుద్యోగులు ఇటు పేద ప్రజలు లక్షల కోట్లు ఆదాయం ఉన్న తెలంగాణను అందరిని మోసం చేసి తన కుటుంబ మాత్రమే బాగుపడిందని తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి 10వ తరగతి కూడా చదవని వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం ఇక్కడ ఉన్న చల్ల వెంకట్రాంరెడ్డి తన పెత్తందారి వ్యవస్థ కొరకు మాత్రమే ఒక అమాయకును తీసుకువచ్చి కోటికి నిలబెట్టారని అన్నారు. అలాంటి వ్యక్తి అసెంబ్లీకి పంపిస్తే ఏమీ మాట్లాడతారని వ్యంగ్యంగా అతనిపై విమర్శలు గుప్పించారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తక్షణమే పేద ప్రజలకు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ ఒక పేదింటి కుటుంబంలో నుంచి వచ్చిన వ్యక్తి అని అభివృద్ధి పై సంపత్ కుమార్ కు మంచి అవగాహన ఉందని అన్నారు.

***నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్...*** అల్లంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు గత పాలకుల వల్ల అల్లంపూర్ ఆగమాగం అయిందని ఈనెల 30వ తేదీ ఎన్నికలు ఉన్న సందర్భంగా ఓటర్లు అందరూ ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీని గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గత 25 సంవత్సరాల క్రితం ఆర్డీఎస్ కాలువ లో పుష్కలంగా నీరు పారేదని గత నాయకుల వల్ల ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీరు పారించలేకపోయారని తెలిపారు. తుమ్మిళ్ళ ప్రాజెక్టు ఏర్పాటు నా హయాంలోనే పనులు ప్రారంభించడం జరిగిందని అట్టి తుమ్మిళ్ళ ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అట్టి నిధులను అధికారంలో ఉన్న నాయకులు వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. తుమ్మిళ్ళ ప్రాజెక్టు ద్వారా మల్లమ్మ కుంట వల్లూరు రిజర్వాయర్ జూలకల్లు రిజర్వాయర్లను నిర్మించకుండా ఆర్డీఎస్ కింద పంటలు పండించే రైతులకు ఎంతో అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ఆర్డీఎస్ కు శాశ్వత పరిష్కారం చేయిస్తానని తెలిపారు. అనంతరం అలంపూర్ వివేకానంద యూత్ అధ్యక్షుడు సంజీవ నాయుడు అల్లంపూర్ కు సంబంధించిన వినతి పత్రం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్కు అందజేశారు. అల్లంపూర్ లోనే డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఉన్న ఆస్పటల్ 75 పడకల ఆసుపత్రిగా చేయాలని గాంధీ ప్రభుత్వ పాఠశాలను అల్లంపూర్ లోనే ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ రెండు రాష్ట్రాలను ఇక్కడి నుండి పోకుండా చూడాలని అన్నారు. కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఇక్కడి ప్రాంత వాసులకు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అలంపూర్ లోనే బస్సు డిపో ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ ప్రాంతంలోనే ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడున్న నిరుద్యోగులకు ఉద్యోగ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు అలాగే లోకల్ నాన్ లోకల్ సమస్యను కూడా పరిష్కరించాలని సంపత్ కుమార్ కు వినతిపత్రంతో తెలుపగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే అల్లంపూర్ కు అన్ని విధాల న్యాయం చేస్తానని అందరి సమక్షంలో సంపత్ కుమార్ హామీ ఇచ్చారు.

***టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ ఎత్తున చేరికలు..*** అల్లంపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి శనివారం రోజు అల్లంపూర్ జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ అధ్యక్షతనలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ టిఆర్ఎస్ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుల్తానాపురం సర్పంచ్ రమణమ్మ శ్రీనివాసులు. అలంపూర్ మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ మెంబర్ రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ జమ్ములు సాగర్, గ్రామంలోని వివిధ మాజీ సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దాదాపు 500 మంది దాకా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కండువను కప్పుకున్నారు. అనంతరం జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ నివాసం నుండి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో అలంపూర్ లోని భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లంపూర్ లోని ఉన్న గాంధీ విగ్రహం అంబేద్కర్ విగ్రహం చాకలి ఐలమ్మ తదితర విగ్రహాలకు పూలమాలలు వేశారు. రాష్ట్రంలో సీపీఐ పార్టీ కాంగ్రెస్కు మద్దతు తెలపడంతో అల్లంపూర్ లోని నియోజకవర్గ సిపిఐ బాధ్యుడు పెద్దబాబును కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ పూలమాలలు వేసి అతనిని సన్మానించారు పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొరకు సిపిఐ నాయకులు ఒక సైనికునిలా పోరాడి కాంగ్రెస్ విజయం కొరకు కృషి చేయాలని సిపిఐ నాయకులను సంపత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల రాము ఎంపీపీ బేగం గోకారి నరసింహ రామకృష్ణ ధర్మరాజు ఆసిఫ్ ఖాన్ మాజీ సర్పంచ్ కృష్ణ కోనేరు సర్పంచు లక్ష్మన్న ఉపసర్పంచ్ నరసింహ తదితరులు ఉన్నారు.

***నిరుద్యోగులారా మరోసారి మోసపోవద్దండి...*** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నుండి నిరుద్యోగులు మరోసారి మోసపోవద్దని అల్లంపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు. శనివారం రోజు అల్లంపూర్ లోని నిరుద్యోగ చైతన్య రథయాత్ర అలంపూర్ వచ్చిన సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను చాలా మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఎంతో ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ సమస్య తీరుతాదని దాదాపు లక్షల మంది నిరుద్యోగులు ఎంతో ఆవేదనతో ఎదురుచూసిన తెలంగాణ రాష్ట్ర అని కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని ఉద్యోగాలు నింపకుండా తన కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే మొట్టమొదటగా 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్న ప్రతి నిరుద్యోగి మరోసారి టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు నమ్మకుండా వారి కుటుంబంలో ఉన్న ప్రతి తల్లిదండ్రులను అక్కచెల్లెలను కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయించి రాష్ట్రంలో కెసిఆర్ ఆగమాగం చేసిన తెలంగాణను కాపాడుకొని రాష్ట్రాన్ని బాగు చేసుకుందామని అధికారంలోకి వచ్చిన తక్షణమే నిరుద్యోగ సమస్య తీర్చడం కాంగ్రెస్ కర్తవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూర్ ఇంచార్జ్ ఇంద్ర నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జి మహేష్ మీడియా ఇన్చార్జ్ వలిగొండ నరసింహ ప్రతినిధులు గిరి జనార్ధన్ యోగి సలీం వేణు తదితరులు ఉన్నారు.

# నేడు ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకారున్న కెసిఆర్

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని క్రీడా మైదానం ప్రక్కన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. బహిరంగ సభ కు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. సభకు లక్ష మంది హాజరుకానున్నట్లు జైపాల్ యాదవ్ పేర్కొన్నారు, స్తభస్థలికి సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు కల్వకుర్తి డిఎస్పి పార్థసారథి తెలిపారు. మహబుబ్ నగర్ ఎస్పీ పర్యవేక్షణలో నలుగురు అదనపు ఎస్పీలు, 8 మంది డిఎస్పీలు 270 మంది పోలీస్ సిబ్బందితో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు డిఎస్పి పార్థసారథి తెలిపారు. వెహికల్ పార్కింగ్ కు కల్వకుర్తి పాలమూరు ప్రధాన రహదారి పక్కల ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ వెనకాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల వెనుక భాగంలో పార్కింగ్ కు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి పేర్కొన్నారు.